# జీవవైవిధ్య పరిరక్షణ కేంద్రాలుగా పర్వతాలు

## ("అంతర్జాతీయ పర్వత దినం" సందర్భంగా)

ప్రపంచ జీవవైవిధ్యంలో 15 శాతం జీవ జనాభా పర్వతాలలో నివసించడం, ప్రజావినియోగానికి దాదాపు 50 శాతం తాగు నీటి(ఫ్రెష్ వాటర్) కేంద్రాలుగా పర్వతాల ప్రధాన్యతలను గుర్తించిన ఐరాస 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030'లో పర్వతాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం, పర్వతాల దోపిడి లాంటి మానవ స్వార్థపూరిత కార్యాలతో పర్వతాల ఉనికిని ప్రమాదంలో నెట్టడం, పర్వతాలే నిరుపేద గిరిజన జాతుల గృహాలుగా సహకరిస్తున్నాయనే విషయాలను మరిచి పోవడం అత్యంత విచారకరం. పర్వతాల పతనం మానవాళినే కాకుండా, ప్రాణికోటి ఆరోగ్యకర జీవనాన్ని ప్రమాదంలోకి నెడుతోందని గమనించాలి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, జీవవైవిధ్యాలకు నెలవులు, శుద్ధ జల కేంద్రాలుగా పర్వతాలు విశిష్ట సేవలను నిశ్శబ్దంగా అందిస్తున్నాయి.

పర్వతాల పరిరక్షణ అత్యంత ప్రధాన అంశమని భావించిన ఐక్యరాజ్యసమితి 2002 ఏడాదిని 'అంతర్జాతీయ పర్వత సంవత్సరం'గా ప్రకటించడంతో పాటు, ఐరాస సర్వసభ్య సమావేశ తీర్మానం ప్రకారం 2003 నుండి ప్రతి ఏట 11 డిసెంబరున 'అంతర్జాతీయ పర్వత దినం (ఇంటర్నేషనల్ మౌంట్స్ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. 'సుస్థిరాభివృద్ధిలో పర్వత పర్యాటకం' అనబడే నినాదంతో నిర్వహిస్తున్న పర్వత దినం వేదికగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు, మానవాళి హితానికి పర్వతాల చేస్తున్న మేలును అవగాహన చేయడం జరుగుతుంది. జీవనోపాధి, జీవవైవిధ్య పరిరక్షణ, సహజ ప్రకృతి అందాల వడ్డింపు, విలువైన ఉత్పత్తుల నెలవు, స్థానిక కళల ప్రోత్సాహం, గిరిజనుల ఉనికి లాంటి అంశాల్లో పర్వతాలు ప్రధాన భూమిక నిర్వహిస్తున్నాయి. ప్రపంచ పర్యాటకంలో 15-20 శాతం గ్లోబల్ టూరిజంను పర్వతాలు ఆకర్షిస్తున్నాయి. కోవిడ్-19 విజృంభనతో ప్రపంచ ఆర్థికం, ప్రజా సేవలు, జీవనోపాధుల లాంటి రంగాలతో పాటు పర్వత పర్యాటకరంగం కూడా ప్రభావితం కావడం చూశాం. పర్వత సహజ వనరులను మానవాళి సంక్షేమం, పర్యావరణ హరిత పరిరక్షణ, ఆదాయ వనరుల వినియోగానికి పర్వతాలు ఉపకరిస్తాయనే సంపూర్ణ అవగాహన కలిగించడం అవసరంగా భావించి పర్వత దినం నిర్వహిస్తున్నారు.

ప్రపంచ జీవవైవిధ్యానికి ప్రధాన కేంద్రాలు, జీవ వైవిధ్య ఆరోగ్యకర మనుగడ, దాదాపు 80 శాతం ముఖ్య ఆహార ఉత్పత్తుల (మె?క్క జొన్న, పొటాటో, బార్లీ, టమాట, ఆపిల్, సొర్గమ్ లాంటివి) కేంద్రాలు, శుద్ధ జలం ఊటలుగా అనేక ఉపయోగాలను పర్వాతాలు మానవాళికి కల్పిస్తున్నాయని తెలుసుకోవాలి. పర్వతాల పరిరక్షణ, పర్వత విస్తీర్ణలా అభివృద్ధి, పర్యాటకాన్ని ప్రోత్సహించడం లాంటి అంశాలకు అధిక ప్రాధాన్యతలను ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. పర్వతాలను స్వార్థానికి విచ్ఛిన్నం, పర్యాటకం పేరుతో పర్వతాల సహజ ఆకర్షణకు భంగం కలిగించడం, మానవ ఆరోగ్య పరిరక్షణ, పర్వత ఉత్పత్తుల కోసం అతిగా వాడుకోవడం లాంటి దుశ్చర్యలు మానవ ఉనికికే ప్రమాదకరంగా మారుతాయని మరువరాదు. పర్వతాల పరిరక్షణతో పేదరిక నిర్మూలన, జీవవైవిధ్య పరిరక్షణ, సహజ/సాంస్కృతిక/ఆధ్యాత్మిక కేంద్రాలు, విలువైన సంపదల తావులు, పర్యాటక అద్భుత దృశ్యాలు, సంప్రదాయ వేడుకలు వంటి మేలును మానవాళికి అందిస్తున్నాయి. అంతర్జాతీయ పర్వత దినం వేదికగా పర్యత ప్రయోజనాల ఆధారంగా విద్యాలయాల్లో పోటీల నిర్వహణ, పర్వత పర్యాటక ప్రయాణాల నిర్వహణ, ఫోటో ప్రదర్శనలు, పర్వతారోహణ క్రీడల నిర్వహణ, మోటారు/సైకిల్/నడకల నిర్వహణ, పర్వతాల పాత్రను వివరించే అవగాహనలు లాంటి అనేక కార్యక్రమాలను నిర్వహించవచ్చు. వాటర్ సైక్లింగ్ (జల చక్రం), వ్యవసాయం, సహజ ఉత్పత్తులు, సకల జీవుల రక్షణ, వాతావరణ సానుకూల మార్పులు, జీవవైవిధ్య పరిరక్షణ అందాల విందులు, పర్వత ఆధార పరిశ్రమలు, జల విద్యుత్తు జననం, కాలుష్యాలను తగ్గించడం, గిరిజనుల నివాస కేంద్రాలుగా పర్వతాలు మానవాళి ప్రగతిలో తమ వంతు కర్తవ్యాలను అడక్కుండానే నిర్వహిస్తున్నాయి. పర్వతాలు మానవాభివృద్ధికి రెక్కలని, ఆరోగ్య పరిరక్షణ ప్రదాతలని మరువరాదని, పర్వతాల అందాలను విచ్ఛిన్నం చేయరాదని తెలుసుకోవాలి.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# నాలుగు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలి



రంగారెడ్డి, డిసెంబర్ 11:సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటు పరం చేసేందుకు తీసుకున్న చర్యలను ప్రధాని మోదీ పునరాలోచించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి కోరారు. సింగరేణికి కేటాయించిన నాలుగు బొగ్గు బ్లాక్ లను ప్రైవేటీకరణ చేయాలన్న కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కార్మికులు భూపాలపల్లిలో నిర్వహిస్తున్న 72 గంటల సమ్మె శనివారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఓసి 2 వద్ద నిర్వహించిన ధర్నాలో సింగరేణి కార్మికులతో కలిసి పాల్గొని టీఆర్ఎస్ పార్టీ తరుపున మద్దతు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ? కేంద్రప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తోందని మండిపడ్డారు. లాభాల బాటలో నడుస్తున్న సింగరేణికి కేటాయించిన నాలుగు బ్లాక్ లను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించింది చూస్తోందన్నారు. మోదీ ప్రధానమంత్రి కావడానికి ఆర్థికంగా సహాయం చేసిన అధాని,అంబానీలకు బొగ్గు బ్లాకులను కారు చౌకగా ధారాదత్తం చెయ్యాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. సింగరేణి కార్మికులు బాధతో చేస్తున్న సమ్మెకు టీఆర్ఎస్ ప్రభుత్వం, తెలంగాణ బొగ్గు గని కార్మికుల సంఘం సంఘీభావం తెలుపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించిన నాలుగు బ్లాక్ ల వేలం పాటను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు బ్లాక్ లను దశాబ్దాల చరిత్ర కలిగి సమర్థవంతంగా నిర్వహిస్తూ లాభాల బాటలో నడుస్తున్న సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ సంస్థకు కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకుల వేలం రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో కార్మికులతో కలిసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మాస్కు మస్ట్.. నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పదు భారీ జరిమానా..

హైదరాబాద్, డిసెంబర్ 11:రాష్ట్రంలో కరోనా వైరస్ ఉధృతి కాస్త తగ్గిన నేపథ్యంలో మాస్కుల వినియోగం దాదాపు అటకెక్కింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు చాలా వరకు మాస్కులను ధరించడమే మానేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ విజృంభణ చేస్తూ దేశాన్ని గడగడలాడిస్తోంది. దీంతో కరోనా ఆంక్షలను కఠినంగా అమలు చేసి కోవిడ్ వ్యాప్తిని అరికట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటూనే మార్గదర్శకాలను మరోసారి జారీ చేసింది. తాజాగా జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం మాస్కులు లేకుండా బహిరంగ ప్రదేశాలలో సంచరించే వారికి రూ.100 జరిమానాను అధికార యంత్రాంగం విధించనుంది.

అలాగే మాస్కులు లేకుండా షాపింగ్ మాల్స్, దుకాణాలు, సినిమా హాల్స్‌లోకి అనుమతిస్తే ఆ సంస్థల యాజమాన్యాలకు రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు జరిమానా విధించాలని అన్ని జిల్లాల అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించే వ్యాపార సంస్థలను రెండ్రోజుల పాటు మూసివేస్తామని హెచ్చరించింది. కరోనా నిబంధనలను ఉల్లంఘించే వారి సమాచారాన్ని వాట్సాప్ ద్వారా ప్రభుత్వానికి తెలియ జేయాలని సూచించింది. దీనికోసం 8010968295 నెంబర్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. కోవిడ్ మార్గదర్శకాలను పూర్తి స్థాయిలో అమలు జరిగేలా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టం చేసింది.

# టాలీవుడ్ పబ్‌పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి : పలువురి అరెస్ట్

హైదరాబాద్, డిసెంబర్ 11:టాలీవుడ్ పబ్ పై వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులకు పాల్పడ్డారు. పబ్ లో వికృత చేష్టలకు పాల్పడుతున్న తొమ్మిది మంది యువతులు, 34మంది యువకులను వారు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన హైదరాబాద్ పంజాగుట్ట పరిధిలో చోటు చేసుకుంది. అలాగే పబ్‌లో సమయం దాటిన తర్వాత కూడా యువతి యువకులు అర్ధనగ్న డ్యాన్సలు చేస్తున్నారని సమాచారం. ఇటీవలే ఈ పబ్‌పై ఎక్సైజ్, పంజాగుట్ట పోలీసులు సంయుక్తంగా దాడులు జరిపి నోటీసులు జారీ చేశారు. అయితే గతంలోనూ వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా వుంది టాలీవుడ్ పబ్. ఇటీవలే పబ్‌కు వచ్చిన భార్యాభర్తలపై పబ్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించడంతో పాటు దాడి చేయడంతో కొంత కాలం సీజ్ చేశారు పంజాగుట్ట పోలీసులు. ఈ మధ్యకాలంలో మళ్ళీ శృతిమించుతున్నాయి పబ్ ల పరిస్థితి.

# డిజిటల్ మెంబర్ షిప్ డ్రైవ్‌ని పరిశీలించిన నర్సారెడ్డి భూపతిరెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 11:125 డివిజన్ గాజులరామారం అంబేద్కర్ నగర్ లో బూత్ ఇన్ ఛార్జ్ చందు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి డిజిటల్ నెంబర్ షిప్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 125వ డివిజన్ గాజులరామారం డిజిటల్ మెంబర్ షిప్ ఇన్ ఛార్జ్ సొంటి రెడ్డి పున్నారెడ్డి, 125వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు రెహనా బేగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్ దండే సతీష్, దండే రాజు, అమర్ కాంబ్లే, గఫర్, యూసఫ్, తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి ప్రశాంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ

రంగారెడ్డి, డిసెంబర్ 11:రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా శంభిపూర్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే ఆయన ఈరోజు రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ బాల్క సుమన్, కేపీ వివేకానంద, జీవన్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ బాలరెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డీ, పోలీస్ గోవింద్ రెడ్డీ పాల్గొన్నారు.

# స్కూటీని ఢీకొట్టిన లారీ.. ఇంజినీరింగ్ స్టూడెంట్ మృతి.

హైదరాబాద్, డిసెంబర్ 11:హైదరాబాద్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీపై కాలేజీకి వెళ్తున్న ఇద్దరు ఇంజినీరింగ్ స్టూడెంట్స్‌ని ఓ లారీ ఢీకొట్టింది. ఈ యాక్సిడెంట్‌లో ఒక విద్యార్థిని అక్కడికక్కడే చనిపోయింది.. మరో విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండ్రోజుల క్రితం జరిగిన ఈ యాక్సిడెంట్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.స్కూటీపై వెళ్తున్న స్టూడెంట్స్‌ని వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన లారీ ఢీకొట్టడం ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో స్కూటీపై ఉన్న ఇద్దరు లారీ చక్రాల కింద పడిపోయారు. ఇందులో ఒకరి తలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. గాయపడ్డ మరొకరిని స్థానికులు హాస్పిటల్‌కు తరలించారు. మృతురాలిని మేఘన (20), గాయపడ్డ విద్యార్థిని సుమనశ్రీ (21)గా గుర్తించారు. ఈ ఇద్దరు దుండిగల్ సమీపంలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్నారు.




కాలేజీ ముగిసిన తర్వాత మేఘన, సుమనశ్రీ స్కూటీపై కూకట్‌పల్లి వెళ్తుండగా గండిమైసమ్మ క్రాస్ రోడ్స్ వద్ద ఈ యాక్సిడెంట్ జరిగిందని పోలీసులు వెల్లడించారు. అక్కడికి రాగానే మేఘన స్కూటీ స్పీడ్ తగ్గించారని.. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన లారీ వెంగంగా ఢీకొట్టిందని చెప్పారు. కాగా, ఈ మధ్య కాలంలో హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. కొద్ది రోజుల క్రితం బంజారాహిల్స్, నార్సింగి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు వేర్వేరు యాక్సిడెంట్లలో నలుగురు చనిపోయారు.

# ఉచిత మంచినీటి కోసం అధార్ లింక్ : పద్మారావు గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 11: : జలమండలి ద్వారా నెలకు 20వేల కిలో లీటర్ల మేరకు ఉచితంగా మంచినీటి సదుపాయాన్ని పొందేందుకు పౌరులు ఆధార్ తో తమ వివరాలను అనుసంధానం చేసుకోవాలని ఉప సభాపతి తిగుళ్ల పద్మారావు గౌడ్ సూచించారు. ఈ ప్రక్రియను చేపట్టేందుకు ఈనెల 31వ తేదీకి తుది గడువు విధించినందున ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని తీగుల్ల పద్మారావు గౌడ్ శుక్రవారం సూచించారు.

సికింద్రాబాద్ పరిధిలోని అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సీతాఫలమండి, బౌద్ధనగర్ మునిసిపల్ డివిజన్లలో ఆయా ప్రాంతాల జలమండలి అధికారులు ఈ ఆధార్ లింకేజ్ ప్రక్రియను ముమ్మరంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. తమ క్యాన్ నెంబరును ఆధార్ తో సులభంగానే అనుసంధానం చేసుకోవచ్చునని, వివరాలకు సమీపంలోని జలమండలి కార్యాలయంలో కానీ, టెలిఫోన్ నెంబరు 155 313 ద్వారా కానీ సంప్రదించాలని పద్మారావు గౌడ్ సూచించారు.

# టీటీడీ కీలక నిర్ణయాలు..



తిరుమల : టీటీడీ పాలకమండలి సమావేశం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు.

హనుమ జన్మస్థలమైన ఆకాశగంగ తీర్థ అభివృద్ధికి ఆర్ట్ డైరెక్టర్ ఆనందసాయి సలహాలు తీసుకోవాలని, తిరుమలలోని హనుమ జన్మస్థలం వద్ద భారీ హనుమ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

శ్రీశైలం ఆలయ గోపురానికి బంగారు తాపడం పనులు చేపట్టాలని, రూ.3కోట్లతో వసతి గదుల్లో గీజర్లు ఏర్పాటు, 10కోట్లతో స్విమ్స్‌లో భవనాలు నిర్మాణం, రూ.12 కోట్లతో మహిళా యూనివర్సిటీలో హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టాలని తీర్మానించింది. జనవరి 13న వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ ద్వారా దర్శనం ప్రారంభించి 10రోజుల పాటు దర్శనం కల్పిస్తామని చైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.

# విశ్రాంత ఐఏఎస్ లక్ష్మీనారాయణ ఇంట్లో ఏపీ సీఐడీ సోదాలు : కళ్లు తిరిగిపడిపోయిన మాజీ అధికారి




హైదరాబాద్, డిసెంబర్ 11: ఏపీ సీఐడీ అధికారులు హైదరాబాద్‌లోని పలువురు మాజీ అధికారుల ఇళ్లలో సోదాలు చేపట్టారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ ఇంట్లో హైడ్రామా నడుమ సోదాలు నిర్వహించారు. విచారణ సందర్భంగా ఉద్వేగానికి గురైన లక్ష్మీనారాయణ కళ్లు తిరిగి పడిపోయారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం ఆయనను ఆసుపత్రికి తరలించారు. దాదాపు పది గంటల పాటు సోదాలు చేసిన సీఐడీ అధికారులు.. తిరిగి వెళ్లిపోయారు.

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చేపట్టిన సీమెన్స్ ప్రాజెక్టుకు సంబంధించి రూ.241 కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయన్న ఆరోపణలపై.. ఆంధ్రప్రదేశ్ సీఐడీ అధికారులు లక్ష్మీనారాయణతో పాటు మరి కొందరిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఆయన ఇంట్లో సోదాలు చేశారు. అదే సమయంలో.. టిడిపి అధినేత చంద్రబాబు హయాంలో ఐటీ సలహాదారుగాను, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈవోగా వ్యవహరించిన గంటా సుబ్బారావు ఫాంహౌస్‌లోనూ సీఐడీ అధికారులు సోదాలు చేశారు.

# అమరావతి రైతులకు పుణె రైతుల సంఘీభావం

అమరావతి, డిసెంబర్ 11: అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించాలంటూ రైతులు చేపట్టిన పాదయాత్ర ఇవాళ 41 వ రోజుకు చేరింది. 'న్యాయస్థానం టు దేవస్థానం' పేరిట ఏపీ రైతులు పాదయాత్ర కొనసాగిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో రెండు రోజుల పాటు విరామం ప్రకటించిన రైతులు.. శనివారం తిరిగి తమ యాత్రను చేపట్టారు. రైతుల పాదయాత్రకు పుణె రైతు సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ నెల 15 కల్లా యాత్ర తిరుపతి చేరుకుంటుండగా.. రైతులు 15, 16 తేదీల్లో శ్రీవారిని దర్శించుకోనున్నారు.

రైతుల ఇవాల్టి పాదయాత్ర శ్రీకాళహస్తి నుంచి ప్రారంభమైంది. ఇవాళ దాదాపు 17 కిలో మీటర్ల పాటు యాత్ర కొనసాగించనున్నారు. శ్రీకాళహస్తి నుంచి ప్రారంభమై.. మిట్టకండ్రిగ, చెర్లోపల్లి, ఇసుకగుంట, రాచగన్నేరు, మేర్లపాక, ఏర్పేడు, సీతారాంపేట మీదుగా అంజిమేడు వరకు జరుగుతుందని రైతుల ప్రకటించారు. మహా పాదయాత్ర చేపట్టిన విషయం తెల్సుకున్న మహారాష్ట్ర పుణెలో స్థిరపడిన తెలుగు రైతులు, నాయకులు.. శనివారం చిత్తూరు జిల్లాకు చేరుకుని మద్దతుగా నిలిచారు. ఇలాఉ ండగా, ఉద్దేశపూర్వకంగా రైతుల మహాసభకు పోలీసులు అనుమతి నిరాకరించారని అమరావతి జేఏసీ నేత శివారెడ్డి తెలిపారు. ఈ నెల 17 న సభ నిర్వహించేందుకు పోలీసులకు ముందస్తు దరఖాస్తు చేశామని ఆయన చెప్పారు. ప్రభుత్వం కావాలనే తమ సభకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. దీనిపై హైకోర్టును ఆశ్రయించనున్నట్లు శివారెడ్డి పేర్కొన్నారు.

చంద్రవంక
నవల పై జూమ్ మీటింగ్ ZOOM
తేది: 12 డిసెంబర్ 2021 ఆదివారం,
సమయం : సాయంత్రం 6 :00 గంటలకు
సభాధ్యక్షులు: కొత్తపల్లి సురేష్,
యువకవి, గాయకులు,
సభా సమన్వయం: పి. శ్రీనివాస్ గౌడ్,
ప్రముఖ కవి, సాహిత్య విశ్లేషకులు
ముఖ్య అతిథులు: జి. వెంకటకృష్ణ,
ప్రముఖ కథా రచయిత
డా॥ జి. వి. రత్నాకర్,
అసిస్టెంట్ ప్రొఫెసర్,
మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ
పుస్తకపరిచయం: ఆచార్య కాకాని సుధాకర్,
అటానమస్ కాలేజ్ రాజమండ్రి
అభినందన వచనాలు: డా॥ సాంబయ్య గుండెమెడ,
అజీవ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ,
బెంగుళూరు
పామిరెడ్డి సుధీర్ రెడ్డి,
చరిత్ర పరిశోదకులు, రచయిత, మలేషియా
రచయిత స్పందన: దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి
ప్రముఖ కథా రచయిత
నిర్వహణ: కవిసమ్మేళనం సాహిత్య వేదిక

# విజయవాడ, హైదరాబాద్‌లో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జీఎస్టీ అధికారులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు జీఎస్టీ సూపరింటెండ్ అధికారులు. దాంతో వారిని అరెస్ట్ చేశారు. సకాలంలో పన్నులు చెల్లించని వ్యాపారుల నుండి జీఎస్టీ సూపరింటెండ్ జాన్ మోషన్ లంచాన్ని డిమాండ్ చేశాడు. దాంతో ఆ వ్యాపారస్తులు సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన విజయవాడలో చోటు చేసుకుంది. కాగా హైదరాబాద్ బషీర్ బాగ్ జీఎస్టీ కార్యాలయంలోని కస్టమ్స్ యాంటీ విస్సన్ వింగ్ లో పనిచేస్తున్న ఇద్దరు అధికారులను సిబిఐ అరెస్ట్ చేసింది.

ఓ వ్యాపారి నుండి లంచం తీసుకొన్నారని వీరిద్దరిని సీబీఐ అరెస్ట్ చేసింది. కస్టమ్స్ యాంటీ విస్సన్ వింగ్ లో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ కిషన్ పాల్, సూపరిండెంట్ సురేష్ కుమార్‌లను సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ ఇద్దరు అధికారులకు రూ. 20 వేలు లంచం ఇచ్చి సీబీఐకి ఫిర్యాదు చేశాడు బాధితుడు మిర్ అస్ఘర్. ఈ ఇద్దరు అధికారులు లంచం తీసుకొంటున్న సమయంలో సీబీఐ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల తర్వాత కిషన్ పాల్, సురేష్ లను అదుపులోకి తీసుకొని ప్రశ్నించింది సీబీఐ. వీరిద్దరూ లంచం తీసుకొన్నారని సీబీఐ నిర్ధారణ చేసుకొంది.

# నిజామాబాద్ జిల్లాలో 44 కిలోల గంజాయి పట్టివేత



నిజామాబాద్, డిసెంబర్ 11: జిల్లా కేంద్రంలోని 5వ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. తనిఖీల్లో భాగంగా పలు వాహనాలను పోలీసులు పరిశీలించారు. రెండు ఆటోల్లో తరలిస్తున్న 44 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ అదనపు సీపీ వినీత్ తెలిపారు. ఈ కేసులో రెండు ఆటోలు, ఒక మోటార్ బైక్, 5 సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 8 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# ఆగ్రహించినందుకు.. ఉపాధ్యాయుడిపై డస్ట్‌బిన్‌తో విద్యార్థుల దాడి

బెంగళూరు, డిసెంబర్ 11:: ఓ ఉపాధ్యాయుడి పట్ల విద్యార్థులు అసభ్యకరంగా ప్రవర్తించారు. పాఠం బోధిస్తున్న ఉపాధ్యాయుడిపై డస్ట్ బిన్‌తో దాడి చేశారు. ఈ ఘటన దేవనాగరి జిల్లాలోని నల్లూరు ప్రభుత్వ పాఠశాలలో డిసెంబర్ 3వ తేదీన చోటు చేసుకోగా, ఆలస్యంగా వెలుగు చూసింది.

ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి ప్రవేశించగానే.. ఫ్లోర్‌పై గుట్కా పాకెట్ కనిపించింది. దీంతో సదరు ఉపాధ్యాయుడు విద్యార్థులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. క్రమశిక్షణతో ఉండాలని మంచి మాటలు చెప్పారు. ఇవేమీ పట్టించుకోని విద్యార్థులు.. గందరగోళ వాతావరణం సృష్టించారు. పాఠం బోధిస్తున్న టీచర్‌పై డస్ట్‌బిన్‌తో దాడి చేశారు. కింద పడ్డ డస్ట్‌బిన్‌ను తీసుకెళ్లి టీచర్ తలపై బోర్లించారు. ఈ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

ఈ ఘటనపై కర్ణాటక విద్యాశాఖ మంత్రి బీసీ నగేశ్ స్పందించారు. ఉపాధ్యాయుడిపై విద్యార్థులు దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని విద్యాశాఖను, పోలీసులను ఆదేశించారు. టీచర్ పై దాడి చేసిన విద్యార్థులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అయితే మంచి మనసున్న ఉపాధ్యాయుడు మాత్రం విద్యార్థులపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. కేసు నమోదైతే విద్యార్థుల భవిష్యత్‌కు నష్టం కలిగే అవకాశం ఉందని ఆ టీచర్ అభిప్రాయపడ్డాడు.

# రష్యాలో తగ్గని కరోనా జోరు.. రోజు 30 వేల కొత్త కేసులు..!

మాస్కో, డిసెంబర్ 11:: రష్యాలో కరోనా మహమ్మారి (అనీతీనీనిజీ తిని ఖీబీబబతిజీ) జోరు ఏమాత్రం తగ్గలేదు. అక్కడ ఇప్పటికీ భారీగా కొత్త కేసులు నమోదవుతున్నాయి. రోజూ 30 వేల దరిదాపుల్లోనే కొత్త కేసులు ఉంటున్నాయి. ఇవాళ కూడా కొత్తగా 30,288 మందికి కరోనా పాజిటివ్ వచ్చింది. దాంతో అక్కడి ఇప్పటివరకు నమోదైన మొత్తం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 99,86,967కు పెరిగింది. రష్యా ఫెడరల్ రెస్పాన్స్ సెంటర్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించింది.

ఇక రష్యా రాజధాని మాస్కోలో గడిచిన 24 గంటల్లో 3,140 కొత్త కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత సెయింట్ పీటర్స్ బర్గ్‌లో 2,045 కొత్త కేసులు బయటపడ్డాయి. ఇదిలావుంటే ఇవాళ కొత్తగా 1,171 మంది కరోనా బాధితులు మరణించడంతో రష్యాలో మొత్తం కరోనా మరణాల సంఖ్య 2,88,351కి చేరింది. కాగా, ఇవాళ 36,446 మంది కరోనా బాధితులు ఆ మహమ్మారి బారి నుంచి కోలుకున్నారు. దాంతో మొత్తం రికవరీల సంఖ్య 87,09,964కు చేరింది.

# డ్రోన్‌ల వినియోగంపై నిషేదాజ్ఞలు

**– కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి సత్యనారాయణ**

కరీంనగర్ డిసెంబర్ 11 (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్‌క్రాఫ్ట్‌ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు 2022 జనవరి ఒకటి వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘీకశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని చెప్పారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు**

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి సత్యనారాయణ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసిపిల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదు. ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్నీ సమీకరించకూడదు. పేన పేర్కొన్న ప్రాంతాల్లో మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు 2022 జనవరి నెల ఒకటి వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.

# జయలలిత నివాసాన్ని స్వాధీనం చేసుకున్న మేనకోడలు



చెన్నై, డిసెంబర్ 11:: తమిళనాడు దివంగత మాజీ సీఎం జయలలితకు చెందిన నివాసాన్ని ఆమె మేనకోడలు దీపా జయకుమార్ న్యాయపోరాటం ద్వారా స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు చెన్నైలోని జయలలితకు చెందిన పోయెస్ గార్డెన్ నివాసాన్ని జిల్లా అధికారులు దీపకు అప్పగించారు. దీంతో శుక్రవారం సాయంత్రం దీప తన భర్త మాధవన్, మరి కొందరితో కలిసి ఆ నివాసానికి చేరుకున్నారు. జయలలిత చిత్రపటానికి పూల మాలవేసి నివాళి అర్పించారు.

'అత్త (జయలలిత) లేకుండా నేను ఇక్కడికి రావడం ఇదే మొదటిసారి. ఇప్పుడు ఈ ఇల్లు నిర్మానుష్యంగా, ఖాళీగా ఉంది. మా అత్త ఉపయోగించిన ఫర్నిచర్‌ను తొలగించారు' అని దీప తెలిపారు. తన అత్త జయలలితకు చెందిన ఈ ఇంట్లో తాను నివాసం ఉంటానని ఆమె చెప్పారు.

కాగా, జయలలిత మరణాంతరం ఆమె నివాసమైన వేద నిలయాన్ని నాటి అన్నాడీఎంకే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. జయలలిత స్మారక మందిరంగా దీనిని తీర్చిదిద్దుతామని పేర్కొంది. ఈ భవనం స్వాధీనానికి డబ్బులను కూడా కోర్టుకు జమ చేసింది.

మరోవైపు జయలలిత ఆస్తులకు తామే వారసులమంటూ ఆమె మేనకోడలు దీప, మేనల్లుడు దీపక్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. పోయెస్ గార్డెన్ నివాసాన్ని అన్నాడీఎంకే నేతృత్వంలోని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని సవాల్ చేశారు. ఇరువైపు వాదనలు విన్న హైకోర్టు దీప, దీపక్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. జయలలిత నివాసాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం చట్ట విరుద్ధమని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

'ఈ కొనుగోలులో ప్రజాప్రయోజనాలేమీ లేవు. ఇప్పటికే మెరీనా బీచ్ వెంబడి జయలలితకు రూ. 80 కోట్ల స్మారక చిహ్నం ఉంది. రూ. 80 కోట్ల మెరీనా మెమోరియల్ అందించని స్ఫూర్తి వేద నిలయం అందిస్తుందా?' అని ప్రశ్నించింది. వేద నిలయాన్ని జయలలిత వారసులకు అప్పగించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం నవంబర్ 24న ఆదేశించింది. దిగువ కోర్టులో డిపాజిట్ చేసిన డబ్బును వెనక్కి తీసుకోవాలని పేర్కొంది.

చెన్నై జిల్లా కలెక్టర్ వేద నిలయం తాళాలను దీప, దీపక్‌కు అప్పగించారు. మరోవైపు హైకోర్టు ఆదేశాన్ని ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని అన్నాడీఎంకే పేర్కొంది.

# ఉర్దూ భాషాభివృద్ధికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారు: మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, డిసెంబర్ 11:రాష్ట్రంలో శాంతి, సామరస్యాలను కాపాడేందుకు, ముస్లింల భద్రత సంక్షేమం, అభ్యున్నతికి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. జనవరి 6వ తేదీన గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసే "ఫస్ట్ ఉర్దూ జాబ్ ఫెయిర్ ఆఫ్ తెలంగాణ"బ్రోచర్ ను శనివారం మంత్రి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉర్దూ భాషాభివృద్ధికి, వికాసానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కెసిఆర్ ఉర్దూ భాషాభిమాని అని, తెలుగు, ఇంగ్లీషులతో సహ ఉర్దూలో కూడా అనర్గళంగా మాట్లాడుతారని వివరించారు. ఉర్దూను రెండో అధికార భాషగా ప్రకటించడాన్ని, మంత్రుల పేషీల్లో ఉర్దూ ఆఫీసర్లను నియమించిన విషయాన్ని గుర్తు చేశారు.

ఉర్దూ అకాడమీ, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం, సెట్విన్, యూత్ అడ్వాన్స్ మెంట్ కమిటీ, హైదరాబాద్ వీకర్స్ సెక్షన్ డెవలప్ మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీల ఆధ్వర్యంలో జరిగే



ఈ మొట్టమొదటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవలసిందిగా కొప్పుల ఈశ్వర్ యువతను కోరారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ గౌస్ మాట్లాడుతూ, పెద్ద ఎత్తున జరిగే ఈ మేళాలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలోని టెక్నికల్, నాన్ టెక్నికల్ ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. పదవ తరగతి నుంచి పిజి, ఐటిఐ, డిప్లొమా, ప్రభుత్వ అనుమతి పొందిన మదర్సాలలో చదువుకున్న 18 నుంచి 35 ఏళ్ల వయసు కలిగిన యువత పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు jobmelaurdumanuu ses etwin@gmail.com సంప్రదించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో మహ్మద్ యూసఫ్ ఖాన్ ( మౌలానా ఆజాద్ యూనివర్సిటీ), డాక్టర్ సయ్యద్ అస్గర్ మహ్మద్ ( అడ్వాన్స్ మెంట్ కమిటీ), చంద్రమౌళి (సెట్విన్ ), సెరికల్చర్ మాజీ అధికారి డాక్టర్ ఖాద్రీ, ప్రముఖ న్యాయవాది వలీ ఉర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల అమలులో జాప్యం పట్ల నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు!

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: పలు ప్రభుత్వ ప్రాజెక్టులు నత్తనడకన సాగడంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టుల అమలులో జాప్యంతో తరచుగా ప్రాజెక్టు వ్యయాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఎవరిపైనా ఆరోపణలు చేయడం లేదని, అయితే వ్యవస్థాగత లోటుపాట్లతోనే ప్రభుత్వ ప్రాజెక్టుల అమలులో జాప్యం జరుగుతోందని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ యంత్రాంగంలో నిర్ణయారాహిత్యం, నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యమే పెద్ద సమస్యగా ముందుకొస్తోందని ఎస్‌సీఎల్ ఇండియా 2021 సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ పేర్కొన్నారు. 2025 వరకూ జాతీయ మౌలిక వసతుల కార్యక్రమం కింద భారీ కేటాయింపులతో దేశ ఆర్థిక వ్యవస్థలో కేంద్రం ఉత్తేజం నింపుతోందని అన్నారు.

దేశంలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా ఉపాధి సమకూరుస్తున్న నిర్మాణ రంగం జీడీపీకి ఊతమిస్తోందని చెప్పారు. దేశ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలు, లోటుపాట్లను పరిష్కరించేందుకు తన నేతృత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో కూడిన కమిటీ ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.

# నటుడు ఆలీకి కేవెల్ వర్సిటీ డాక్టరేట్ : మంత్రి పదవి ఇస్తే సంతోషిస్తానన్న కమెడియన్

రాజమండ్రి , డిసెంబర్ 11:: కమెడియన్ ఆలీకి కెవెల్ వర్సిటీ డాక్టరేట్‌ని ప్రకటించింది. కేవెల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించడం సంతోషకరం అన్నారు ఆలీ. సొంత ఊరిలో ఉండగా ఈ డాక్టరేట్ రావడం సంతోషాన్ని కలిగించిందన్నారు. సీఎం జగన్ మంత్రి పదవిని ఇస్తే మరింత సంతోషమని ఆలీ తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని.. హామీ కూడా ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పరిపాలనా అద్భుతంగా ఉందని.. ఆయన అన్ని వర్గాలకు సమన్యాయం చేకూర్చారని కొనియాడారు ఆలీ. ఏపీ ప్రజలకు అన్నీ రకాలుగా జగన్ సర్కార్ ఉపయోగ పడుతుందన్నారు.

# మోదీని రెండు లక్షల ఇండ్లు డిమాండ్ చేసిన సీఎం నవీన్ పట్నాయక్

భువనేశ్వర్, డిసెంబర్ 11:: ఒడిశాలో సుమారు రెండు లక్షల ఇండ్ల కేటాయింపు కోసం ప్రధాని నరేంద్ర మోదీని సీఎం నవీన్ పట్నాయక్ డిమాండ్ చేశారు. పీఎంఏవై (జీ) ప్రత్యేక ప్యాకేజీ కింద ఫణి బాధిత కుటుంబాలకు 1.84 లక్షల ఇండ్లు నిర్మించాలని కోరారు. ప్రధానంగా షెడ్యూల్డ్ గిరిజన జిల్లాలు, కేబీకే జిల్లాల్లో నివసిస్తున్న పేదలకు 13 లక్షల ఇళ్లు ఇవ్వాలని నవీన్ పట్నాయక్ అడిగారు. ఈ మేరకు ప్రధాని మోదీకి శనివారం ఆయన లేఖ రాశారు.

ఒడిశాలోని బీజూ జనతా దళ్ (బీజేడీ) ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు బీజేపీ, కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నాయి. ఉపాధ్యాయురాలి హత్య ఘటనపై ఆరోపణలున్న మంత్రిని తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల బీజేపీ యువ మోర్చా, కాంగ్రెస్ కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. దీనికి ముందు సీఎం కాన్వాయ్‌పై బీజేపీ కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేశారు.

ఈ పరిణామాల నేపథ్యంలో గతంలో ఫణి బాధిత కుటుంబాలకు సహాయం అందిస్తామన్న కేంద్రం హామీని సీఎం నవీన్ పట్నాయక్ గుర్తు చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి ఘాటుగా లేఖ రాశారు.

# కాంగ్రెస్ లేకున్నా ప్రతిపక్ష కూటమి సాధ్యమే: పీకే

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:కాంగ్రెస్ విషయంలో వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో బీజేపీయేతర ప్రతిపక్ష కూటమి కాంగ్రెస్ లేకపోయినా ఏర్పాటు చేయవచ్చని అన్నారు. ఇలా ఓ ప్రతిపక్ష కూటమిని ఏర్పాటు చేయడం వీలవుతుందన్నారు. అయితే గాంధీయేతర కుటుంబానికి చెందిన వ్యక్తి గనక పార్టీ అధ్యక్షుడైతే కాంగ్రెస్ పరిస్థితి మారుతుందని ఓ సలహా కూడా ఇచ్చారు. పదే పదే ట్వీట్లు చేయడం, ఓ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం ద్వారా బీజేపీని రాహుల్ గాంధీ ఓడించలేరని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఓ జాతీయ ఛానల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో పీకే పై వ్యాఖ్యలు చేశారు.

1984 తర్వాత కాంగ్రెస్ ఒంటరిగా గెలిచింది లేదని, గత 10 సంవత్సరాల్లో 90 శాతం కాంగ్రెస్ వైఫల్యాన్ని పొందుతూనే వస్తోందని పీకే దెప్పిపొడిచారు. మొట్ట మొదట కాంగ్రెస్ తన ఓటమికి బాధ్యత తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పీకే సూచించారు.

మమత వర్సెస్ శివసేన

కాంగ్రెస్సేతర ప్రతిపక్ష కూటమి విషయంలో మమత వర్సెస్ శివసేనగా సాగుతోంది. అసలు యూపీఏ ఎక్కడుంది అంటూ మమతా బెనర్జీ ఎన్సీపీ అధినేత పవార్‌తో భేటీ తర్వాత సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో శివసేన స్పందించింది. కాంగ్రెస్ లేకుండా ప్రతిపక్ష కూటమి సాధ్యమయ్యే విషయం కాదని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ లేకుండా ఏ ఒక్కరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరన్నారు. వీరిద్దరి తర్వాత కాంగ్రెస్ వ్యవహారంపై వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# మేం ల్యాప్‌టాప్‌లు ఇస్తే.. వాళ్లు లాఠీలతో కొట్టించారు: అఖిలేష్ యాదవ్

ఉత్తరప్రదేశ్, డిసెంబర్ 11: ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కేవలం కొన్ని నెలల సమయం మాత్రమే ఉండటంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మరోసారి బీజేపీ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాము యువత కోసం ల్యాప్‌టాప్‌లు అందజేస్తే.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని లాఠీలతో కొట్టించిందని ఆరోపించారు. సమాజ్‌వాది పార్టీ లోహియా ఆవాస్ పథకం కింద పేద ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇస్తే.. బీజేపీ లఖింపూర్ ఖేరీలో రైతులు కారుతో తొక్కించిందని అఖిలేష్ విమర్శించారు.

సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అభివృద్ధిని నమ్ముకుంటే.. బీజేపీ వివిధ ప్రాజెక్టుల పేర్లను మార్చడంపై నమ్మకం పెట్టుకుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది. యూపీ ప్రజలు ఇప్పుడు యోగీ ప్రభుత్వాన్ని కోరుకోవడం లేదని, యోగ్యమైన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఇప్పుడు బీజేపీ హయాంలో ప్రారంభోత్సవాలు చేస్తున్న ప్రాజెక్టులన్నీ గతంలో ఎస్పీ హయాంలో ప్రారంభించినవేనని చెప్పారు.

# గంగానదిలో బిపిన్ దంపతుల అస్థికలు నిమజ్జనం చేసిన కుమార్తెలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 11:హరిద్వార్ లో గంగానది తీరంలో సంప్రాదాయం ప్రకారం అన్ని కార్యక్రమాలను పూర్తి చేశారు బిపిన్ రావత్ కుమార్తెలు. కృతిక, తరిణిలు వారి తల్లిదండ్రులు బిపిన్ రావత్, మధులిక్ రావత్ ల అస్థికలను గంగానదిలో నిమజ్జనం చేశారు. తమిళనాడు నీలగిరి కొండల్లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో వారు మరణించిన సంగతి తెలిసిందే. హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందిన బిపిన్ రావత్, ఆయన సతీమణి మధులికా రావత్‌ల మృతదేహాలను గురువారం సాయంత్రం ఢిల్లీలోని పాలెం ఎయిర్‌బేస్‌కు తీసుకొచ్చారు. అనంతరం కామరాజ్ మార్గ్‌లోని వారి నివాసానికి తరలించారు. శుక్రవారం సాయంత్రం పూర్తి సైనికా లాంఛనాలతో బ్రార్ స్క్వేర్ శ్మశాన వాటికలో నిర్వహించారు. రావత్ దంపతుల కూతుళ్లు.. కృతిక , తరిణి లు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. శనివారం బ్రార్ స్క్వేర్ శ్మశాన వాటికకు చేరుకున్న కృతిక, తరిణిలు తల్లిదండ్రుల చితాభస్మాన్ని సేకరించారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ చేరుకున్నారు. హరిద్వార్‌లో గంగ నది తీరంలో సంప్రాదాయం ప్రకారం అన్ని కార్యక్రమాలు పూర్తిచేశారు.

# ఈ నెల 16 నుంచి అనంతపురం జేఎన్టీయూ వజ్రోత్సవాలు

నంతపురం, డిసెంబర్ 11:: జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల వజ్రోత్సవాలకు సిద్ధమైంది. ఈ నెల 16 నుంచి వజ్రోత్సవాలు ఘనంగా జరిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. చెన్నైలో 1946 లో స్థాపించిన ఈ కళాశాలను రెండో ప్రపంచ యుద్ధం అనంతర పునర్నిర్మాణ కార్యక్రమం కింద అనంతపురంకు మార్చారు. ఈ నెల 16 నుంచి 18 వరకు 3 రోజుల పాటు వజ్రోత్సవ వేడుకలు జరుగుతాయని ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పీ సుజాత తెలిపారు. రాష్ట్రంలోని పురాతన ఇంజినీరింగ్ కళాశాలగా చెప్పుకునే ఈ కళాశాల నుంచి ఎందరో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు దేశ సేవలో నిమగ్రమయ్యారు. వీరిలో ఎక్కువ మంది ఇస్రో, డీఆర్‌డీఓ, డిఫెన్స్ రీసెర్చ్ ఆర్గనైజేషన్లలో ఇంజినీరింగ్ శాస్త్రవేత్తలుగా పనిచేశారు.

ప్రస్తుత కళాశాల భవనాలు 1958 లో నిర్మించగా.. అప్పటి నుంచి అత్యుత్తమ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేయడానికి నిలయంగా ఉన్నది. 25 సంవత్సరాలుగా ఎస్వీ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నది. 1972లో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (జేఎన్టీయూ) స్థాపనతో సాంకేతిక విద్యలో కొత్త శకానికి నాంది పలికింది. ఈ కాలేజీ పూర్వవిద్యార్థుల్లో ముఖ్యంగా ప్రస్తుత ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, స్వర్గీయ సినీ నేపథ్యగాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఇస్రో శాస్త్రవేత్త సతీష్‌రెడ్డి, పారిశ్రామికవేత్త రవీంద్రారెడ్డి వంటి వారున్నారు. 200 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ విశ్వవిద్యాలయంలో పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ జర్నల్స్, రిఫరెన్స్ మాన్యువల్స్‌తో అద్భుతమైన లైబ్రరీ ఉన్నది. కళాశాల సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాలలో 4-సంవత్సరాల బిటెక్ రెగ్యులర్ ప్రోగ్రామర్‌తో పాటు ఇంజనీరింగ్‌లో బహుళ కోర్సులను అందిస్తున్నది.




# ఘనంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 11 (నేటనిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం శనివారం ఘనంగా జరిగింది . పట్టణ శివారులోని అయ్యప్ప ఆలయం నుంచి స్వామివారి ఉత్సవ మూర్తిని అశ్వవాహనంపై ప్రతిష్టించి పురవీధుల గుండా ఊరేగించి .. రాజన్న ఆలయంలోని కోనేటిలో స్వామి వారికి చక్రస్నానం చేయించారు . వేద మంత్రాల మధ్య స్వామివారి ఉత్సవ మూర్తికి వివిధ రకాల అభిషేకాలు చేసి అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు . ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండ దేవయ్య , గురు స్వాములు , అయ్యప్ప మాల ధారణ భక్తులు పాల్గొన్నారు ఆరట్ట ఉత్సవం సందర్భంగా శనివారం అయ్యప్ప స్వామిని ఎమ్మెల్యే రమేష్ బాబు , కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ , టిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు , నాయకులు దర్శించుకుని స్వామివారి సేవలో తరించారు .

# జిల్లాలో మొదటి డోసు కోవిడ్ టీకా లక్ష్యాన్ని మించి 102. 8 శాతం ..!!-జిల్లా కలెక్టర్ ఎస్.హరీష్.



మెదక్ , డిసెంబర్ 11(నేటినిజం ప్రతినిధి) జిల్లాలో మొదటి డోసు కోవిడ్ టీకా లక్ష్యాన్ని మించి 102. 8 శాతం వేసి రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచామని జిల్లా కలెక్టర్ ఎస్.హరీష్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో రెండవ డోసు ను వారం రోజులలోగా పూర్తి చేయాలని, అందుకనుగుణంగా పక్కా కార్యాచరణ తో ముందుకు సాగాలని అధికారులకు ఆదేశించారు. కరోనా కొత్త వేరియంట్ ఓమిక్రాన్ ముప్పు పొంచి ఉన్నందున రెండవ డోసు వేసుకోని వారికి అవగాహన కలిగించి కొవిడ్ టీకా వేసేలా తగు చర్యలు తీసుకొనుటకు శనివారం వైద్య ఆరోగ్య శాఖ , పంచాయత్ రాజ్, రెవిన్యూ , తదితర శాఖా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నేటికీ 18 సంవత్సరాలు నిండిన వారికి మొదటి డోసు టీకా ఇవ్వడంతో పాటు ఇంకా కొన్ని గ్రామాలలో మొదటి డోసు టీకా తీసుకొని వారున్నారని, అలాంటి వారిని గుర్తించి టీకా వేయాలని అన్నారు. కాగా జిల్లాలో రెండో డోసు టీకా తీసుకున్నవారు 48. 22 శాతం మాత్రమే నని, ఇంకా ఒక లక్షా 92 వేల మంది రెండో డోసు తీసుకోవలసి ఉందని అన్నారు. రెండు డోసుల టీకా తీసుకుంటేనే సురక్షితమని, కరోనా వచ్చినా స్వల్ప లక్షణాలతో పోతుందని, ఎలాంటి భయాందోళనలు, అపోహలు వద్దని ప్రజలకు అవగాహన కలిగించి వ్యాక్సిన్ ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి రోజు కనీసం వేయి చొప్పున రోజు 20 వేలకు పైగా టీకాలు వేస్తేనే పది రోజులలోగా లక్ష్యాన్ని సాధిస్తామని అన్నారు. జిల్లాలో వ్యాక్సిన్, సిరంజీల కొరత లేదని, నేటి నుండే గ్రామాలలో వ్యాక్సిన్ వేగవంతం చేయాలని సూచించారు. గత సెప్టెంబర్ లో ప్రత్యేక డ్రైవ్ గా చేపట్టినప్పుడు చాలా వేగవంతంగా టీకాలు ఇచ్చామని, అదే స్ఫూర్తి ఇప్పుడు కూడా కొనసాగించాలని సూచించారు. ఈ వారం,పది రోజులు అధికారులు, ఏ.ఎన్.ఏం.లు, అంగన్వాడీ లు, పంచాయతీ కార్యదర్శులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేస్తూ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఇంటింటికి తిరిగి టీకా వేసుకోని వారిని గుర్తించి వ్యాక్సిన్ వేయాలని సూచించారు. ఏం.పి .డి.ఓ.లు, , ఏం.పి .ఓ. లు, వైద్యాధికారులు నేటి నుండే గ్రామా స్థాయి వారీగా జాబితా ప్రకారం వంద శాతం వ్యాక్సిన్ పూర్తయ్యేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఈ పది రోజులు చాలా క్లిష్టమైన రోజులుగా భావి ంచి ఎటువంటి ప్రభుత్వ సెలవులు పయోగించకుండా పనిచేస్తేనే లక్ష్యాన్ని సాధిస్తామని అన్నారు. ప్రతి రోజు గ్రామం లో సమావేశాలు ఏర్పాటు చేసుకొని అంగ న్వాడీ, ఏ.యెన్.ఏం. పంచాయతీ కార్యదర్శు లను ప్రోత్సహిస్తూ వ్యాక్సినేషన్ పూర్తి చేసేవిధంగా చూడాలని జిల్లా పరిషద్ సి.ఈ.ఓ. శైలేష్, డి.ఆర్. డి.ఓ. శ్రీనివాస్, డి.పి .ఓ.తరుణ్ లకు సూచించారు. అదేవి ధంగా ఏం.పి .డి.ఓ, ఏం.పి ,ఓ., వైద్యాధి, కారులు, ప్రోగ్రాం అధికారులు, సూపెర్వై జర్ల పనితీరును మానిటరింగ్ చేయాలని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గూడ్స్ వాహనాల్లో కూలీలను తరలిస్తే కఠిన చర్యలు..




హైదరాబాద్, డిసెంబర్ 11:మండలంలోని గర్మిల్లపల్లి గ్రామంలో పోలీసులు వాహనాల తనిఖీలను శనివారం రోజున నిర్వహించారు ఈసందర్భంగా ఎస్ఐ బొల్లం వినయ్ కుమార్ వాహనాల పత్రాలను పరిశీలించి వాహనాల పత్రాలు లేని వారికి జరిమానా విధించారు అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అన్నారు వాహనదారులు సీటు బెల్టు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు గూడ్స్ వాహనాల్లో కూలీలను తరలించవద్దని పరిమితికి మించి తరలిస్తే జరిమానా విధించడంతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# దర్గా ఉత్సవాలకు భూపతిరెడ్డికి ఆహ్వానం

దుండిగల, డిసెంబర్ 11: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ మైనారిటీ యువకులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈసందర్భంగా భూపతిరెడ్డిని హాజరత్ జిందాషా మదర్ దర్గా ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. వీరిలో అక్రమ్, ఎండి వజీర్, అలీం, అసిఫ్, ఇమ్రాన్, ఎండి అక్బర్, షైక్ అన్వర్, ఎండి సమీర్, ఎండి ఉమర్, ఎండి సల్మాన్, అలీ అబ్బాస్, అన్వర్ పాషా, ఎండి అరీఫ్, ఎండి అస్లామ్, తదితరులు పాల్గొన్నారు.



# రూ 3.6 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత : నలుగురు సూడాన్ జాతీయుల అరెస్ట్!

హైదరాబాద్, డిసెంబర్ 11: అంతర్జాతీయ మార్కెట్లో రూ 3.6 కోట్ల విలువైన డ్రగ్స స్మగ్లింగ్ చేసేందుకు ప్రయత్నించిన నలుగురు సుడాన్ జాతీయులను రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో కస్టమ్స అధికారులు అరెస్ట్ చేశారు. నిందితులు 7.3 కిలోల గోల్డ్ పేస్ట్‌ను తమ ప్రైవేట్ భాగాల్లో దాచి తరలిస్తుండగా పట్టుబడ్డారు.కస్టమ్స చెకింగ్ ప్రాంతంలో అధికారులు నలుగురు అనుమానితులను తనిఖీ చేయగా ఈ ఘటన వెలుగుచూసింది. మెటల్ డిటెక్టర్‌తో తనిఖీ చేయగా వీరు తమ శరీర భాగాల్లో అనుమానిత పదార్థాలను దాచినట్టుగా అధికారులు గుర్తించారు. ఇద్దరు మహిళలు సహా నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

మరోవైపు ఇదే తరహాలో ప్రైవేట్ భాగాల్లో రూ 1.52 కోట్ల విలువైన బంగారాన్ని తరలిస్తున్న 8 మంది మహిళలతో పాటు ఇద్దరు వ్యక్తులను గత నెల 22న బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు పట్టుకున్నారు. శ్రీలంక ఎయిర్‌వేస్‌కు చెందిన విమానంలో అనుమానితులు బెంగళూర్‌కు గోల్డ్ స్మగ్లింగ్ చేసేందుకు స్కెచ్ వేసినట్టు అధికారులు గుర్తించారు.

# వైట్‌హౌజ్ పీపీవో డైరక్టర్‌గా గౌతమ్ రాఘవన్

వాషింగ్టన్, డిసెంబర్ 11: భారత సంతతికి చెందిన అమెరికా పాలసీ అడ్వైజర్ గౌతమ్ రాఘవన్‌కు పదోన్నతి లభించింది. రాఘవన్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కొత్త బాధ్యతలను అప్పగించారు. వైట్‌హౌజ్ ఆఫీస్ ఆఫ్ ప్రెసిడెన్షియల్ పర్సనల్ అధిపతిగా గౌతమ్ రాఘవన్‌కు పదోన్నతి కల్పించారు. వైట్‌హౌజ్ పీపీఓను .. ఆఫీస్ ఆఫ్ ప్రెసిడెన్షియల్ పర్సనల్‌గా కూడా పిలుస్తారు. అయితే వైట్‌హౌజ్‌లో జరిగే కొత్త అపాయింట్‌మెంట్లను పీపీవో ఆఫీసు పరిశీలిస్తుంది. శ్వేతసౌధంలో పనిచేసే అభ్యర్థలను పీపీవో ఆఫీసు పూర్తిగా అంచనా వేసి రిక్రూట్ చేస్తుంది. గౌతమ్ రాఘవన్ ప్రస్తుతం పీపీవో డిప్యూటీ డైరక్టర్‌గా చేస్తున్నారు. అయితే వైట్‌హౌజ్ పీపీవో హెడ్ పోస్టులో ఉన్న క్యాథే రస్సెల్‌కు ఇటీవల కొత్త పదవి దక్కింది. యూనిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్‌గా రస్సెల్ వెళ్తున్నారు. దీంతో ఆయన స్థానంలో ఖాళీ అయిన పోస్టుకు గౌతమ్‌ను అప్‌గ్రేడ్ చేశారు. క్యాథే రస్సెల్‌తో కలిసి గౌతమ్ బాగా పనిచేశారని, పీపీవో కొత్త డైరక్టర్‌గా రాఘవన్ బాధ్యతలు చేపడుతారని బైడెన్ అన్నారు.

గౌతమ్ రాఘవన్ ఇండియాలో పుట్టారు. సియాటిల్‌లో ఆయన పెరిగారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. వెస్ట్ వింగర్స్.. స్టోరీస్ ఫ్రమ్ ద డ్రీమ్ చేజర్స్, చేంజ్‌మేకర్స్, హోప్ క్రియేటర్స్ ఇన్‌సైడ్ ద ఒబామా వైట్ హౌజ్ అన్న పుస్తకానికి ఆయన ఎడిటర్‌గా చేశారు. రాఘవన్ వయసు 40 ఏళ్ల పైనే. ఆయన స్వలింగ సంపర్కుడు. భర్త, కూతురితో కలిసి వాషింగ్టన్ డీసీలో జీవిస్తున్నారు. 2020, జనవరి 20 నుంచి అధ్యక్షుడికి డిప్యూటీ అసిస్టెంట్‌గా చేశారు. బైడెన్-హ్యారిస్ పరిపాలనా విభాగం తొలుత రిక్రూట్ చేసింది రాఘవన్‌నే.

# ఆదివారం జిల్లా కేంద్రంలో కరెంట్ కోత...!

మెదక్ డిసెంబర్ 11 (నేటినిజం ప్రతినిధి) జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని 132 కె.వి. సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరెంట్ కోత విధించనున్నట్లు మెదక్ ట్రాన్స్కో డీఈ కృష్ణారావు తెలిపారు. మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో మెదక్ పట్టణం తోపాటు మెదక్ మండలం, హవేళిఘనపూర్ మండలాల్లో అలాగే చిన్న శంకరం పేట మండలంలోని గవ్వల పల్లి , టి .మాందాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వివరించారు. ఈ విషయంలో ప్రజలు తమకు సహకరించాలని డీఈకృష్ణారావు తో పాటు ఏఈలు జావేద్, నవీన్, రాజేశ్వర్, సతీష్ లు కోరారు.

# తెలుగు చిత్ర పరిశ్రమ ఆధ్వర్యంలో : సైనికులకు ఘన నివాళులు

చెన్నై. డిసెంబర్ 11:తమిళనాడు లో జరిగిన సైనిక హెలికాప్టర్ దుర్ఘటనలోత్రివిధ దళాధిపతి బిపిన్ రావత్ అతని భార్యతో పాటు, 13 మంది సైనిక అధికారులకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ హాల్ లో ఘనంగా నివాళులు అర్పించింది బాంబే రవి సంగీత స్వరాలతో వెలువడిన జయహో భారత్ అనే దేశభక్తి గీతాన్ని సైనిక అమర వీరులకు అంకితం చేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు, తెలుగు నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమారులు మాట్లాడుతూ?దేశ సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం మనలను కవిస్తుంటే , మన సైన్యం యాక్షన్ తీసుకోవాలో వద్దో అని సందిగ్ధంలో వుండి అనుమతి కోసం ఎదురుచూసే వారు.

ప్రసుతం కేంద్ర ప్రభుత్వం ఎవరి అనుమతి అవసరం లేకుండా అప్పటికప్పుడు నిర్ణయం తీసుకుని మీరు ముందుకు వెళ్ళండి అని బిపిన్ రావత్ సైన్యానికి మనో ధైర్యాన్ని ఇచ్చి సర్జికల్ స్ట్రైక్ చేశారు.మన సైన్యం పాకిస్థాన్ లోపలికి వెళ్లి వాళ్ళ స్థావరాలను ధ్వంసం చేసి మళ్ళీ మన దేశానికి రావడం పట్ల బిపీన్ రావత్ సహకారం ఎంతో అందించారు. హెలికాప్టర్ ప్రమాదంలో బిపిన్ రావత్ అతని భార్య తో పాటు 13మంది సైనికులు మృతి చెందటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు అజయ్ కుమార్,తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ వల్లభనేని, సీనియర్ జర్నలిస్ట్ భగీరథ, ఈవిఎన్ చారి,కాట్రగడ్డ సుధాకర్,శివరామ్ రెడ్డి ,బాంబే రవి,ఇంద్ర మోహన్,తోట కృష్ణ, మందిని తదితరులు పాల్గొన్నారు.

# నేడు అల్ఫోర్స్ టైనీ టాట్స్ లో అయ్యప్ప మహా పడి పూజ



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 11 (నేటినిజం ప్రతినిధి): పూజలు మరియు యగ్నయాగాదులు చేయడం వలన ఎన్నో శుభఫలాలు సిద్దిస్తాయని తద్వారా సమాజంలో ప్రేమ ఆప్యాయత వెల్లువిరుస్తాయని , అభివృద్ధి పుష్కలంగా చోటు చేసుకుంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా। వి . నరేందర్ రెడ్డి అన్నారు కరీంనగర్లోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అయ్యప్ప మహా పడి పూజ సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వారి పూజను ఆచరించిన వారికి సకల శు భాలు సిద్దిస్తాయని , కోరికలు నిరవేరుతాయని పలు పురాణాల ద్వారా తెలుస్తున్నదని చెప్పారు . అయ్యప్ప దీక్ష వేసుకున్న వారికి స్వామి వారి ఆశీసులు వారికే కాకుండా వారి పరివార సభ్యులకు కూడా ఆశీసులు విశేషంగా ఉంటాయని చెప్పారు . అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యతో పాటు ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నదని తెలుపుతూ నాణ్యతమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడానికై మరియు నైతిక భాద్యతను తెలియజేయడానికై పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపడుతూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేయడంలో సఫలీకృతం అవుతాన్నామని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు . విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామి వారి ఆశీసులు పరిపూర్ణంగా ఉండడానికై మరియు మానవ సమాజ శ్రేయస్సుకై నేడు 12 వ తేదీన అదివారం సాయంకాలం 7.00 గం .లకు స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైని టాట్స్ ప్రాంగణంలో ప్రముఖ వేద పండితులు బ్ర శ్రీ సంకెపెల్లి భరత్కుమార్ శర్మ గారి ఆచార్యత్వమున శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారికి మహా పడి పూజమహోత్సవాన్ని దేదీప్యమానంగా నిర్వహించడానికై అన్ని సన్నాహాలు చేయడం జరుగుతుందని చెప్పారు . స్వామి వారికి విశేషంగా వివిధ ధ్రవ్యాలతో శరణఘోశ మధ్య నిర్వహించబడే ఈ అపురూప గట్టాన్ని అయ్యప్ప దీక్షాపరులందరు తిలకించి , గురు స్వాముల ఆశీర్వాదం పొంది అనంతరం ఏర్పాటు చేసే అల్పను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలుపుతూ . ఇదే ప్రకటను దీక్షాపరులు ఆహ్వానంగా భావించి హాజరుకాగలరని ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో పలు అయ్యప్ప దీక్షా పరులు , కార్యక్రమ నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు .

# అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవం లో పాల్గొన్న శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 11 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్లో గలా శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం ఆరట్టు మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్ బాబు . ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా వేములవాడ లో అయ్యప్పస్వామి దేవాలయం లో ఆరట్టు మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతున్నాయి అని ఈ సంవత్సరం కూడా అద్భుతంగా జరుగుతుంది అని అన్నారు. ఆ స్వామివారి కృపాకటాక్షాలు భక్తులలై ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ఏ. ప్రాంతం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలనే ఆ స్వామి వారిని కోరుకుంటున్నామని అన్నారు. ఈకార్యక్రమంలోఅయ్యప్పస్వామి దేవాలయ చైర్మన్ కొండ దేవయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాండ్లు , కౌన్సిలర్లు నరాల శేఖర్ మారం కుమార్ , టి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు , పార్టీ నాయకులు క్రాంతి, రామతీర్థపు రాజు, కొండ కనకయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 11 (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మారుపాక గంగాధర్ అనే యువకుడు గల్ఫ్ దేశంలో మృతి చెందగా మృతుని కుటుంబానికి బండపల్లి గ్రామానికి చెందిన యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు శనివారం రూపాయలు 10,000 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

గంగాధర్ ఉపాధి నిమిత్తం అక్కడికి వెళ్లి పనులు చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు.

దీంతో ఈ నిరుపేద కుటుంబానికి యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు తిపిరెడ్డి మనోహర్ రెడ్డి.మ్యాకల రాజు. చింతలపల్లి మహిపాల్ రెడ్డి. గడ్డం అనిల్. మ్యాకల మహిపాల్.

చింతల పెల్లి సంతోష్ రెడ్డి. మ్యాకల ప్రశాంత్. మ్యాకల బాబు. గడ్డం రదిశ్. మ్యాకల శంకర్. చిగుళ్ల మహేష్ తదితరులు ఆర్థిక సాయం అందజేశారు,

# వేములవాడ పట్టణంలో అభివృద్ధి పనుల పరిశీలించిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 11 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో నిర్మిస్తున్న మొదటి బై పాస్ రోడ్ పనులను శనివారం ఎమ్మెల్యే చెన్నమనేని రవేశ్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవేశ్ బాబు మాట్లాడుతూ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డు నిర్మాణం కొన్ని సాంకేతిక సమస్యలు ఉండటం వలన కొంత ఆలస్యం అయినప్పటికీ వాటిని పరిష్కరించి పనులు ప్రారంభించామని అన్నారు. ఈ రోడ్ నిర్మాణంలో డ్రైనేజి ఇబ్బందులు కలగకుండా అవసరమైన కల్వర్ట్స్ నిర్మించాలని సూచించారు. అదేవిధంగా ఈ పనుల నాణ్యత విషయంలో ఎక్కడ కూడా రాజీపడకూడదని అలాగే శాశ్వతమైన పరిష్కారాలు చేస్తూ అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. చెక్కపల్లి రోడ్డులో 2 కోట్లతో నిర్మించిన బ్రిడ్జ్, రోడ్డు పనులను, తెలంగాణ తల్లి జంక్షన్, కోరుట్ల బస్ స్థాండ్ వద్ద జరిగిన పనులను పరిశీలించారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు త్వరలో మంజూరీ కానున్నాయని, బద్దీ పోచమ్మ పనులు త్వరలో చేపట్టనున్నామని, బ్రిడ్జ్ నుండి పోలీసు స్టేషన్ వరకు రెండు బిట్లుగా రోడ్ వైడెనింగ్ జరగబోతున్నదని, ఇటీవల మంజూరైన 20 కోట్ల నిధుల పనులు త్వరలో చేపట్టబోతున్నామని, శ్యామాకుంట, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి వచ్చే వారంలో భూమి పూజలు జరగనున్నాయన్నారు. రూ. 42 కోట్లతో మిషన్ భగీరథ పనులు దాదాపు పూర్తి అయినాయని, రెండవ బ్రిడ్జ్ పనులు మొదలు పెట్టారని పట్టణం చుట్టూ 125 కోట్లతో డబల్ రోడ్లు నిర్మాణం అయ్యాయని, కొత్త బస్ స్థాండ్ నిర్మాణానికి నోటిఫికేషన్ ఇచ్చామని, భక్తులకు ధర్మగుండంలో, వసతి గదులలో 24 గంటలు నీరూ వుండే విధంగా 5 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పైప్ లైన్ నిర్మించామని, పట్టణంలో 365 రోజులు నీరు వుండే విధంగా 17 కోట్లతో లిఫ్ట్ ద్వారా గుడి చెరువులో నీరునింపుతున్నామని, 20 కోట్లతో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి పూర్తయ్యి ప్రజలకు మెరుగయిన వైద్యం అందిస్తోందని, ప్రతి రోజు సుమారు 300 మంది అవుట్ పేషంట్లు వస్తున్నారని, కోవిడ్ పేషంట్లు కూడా మెరుగైన ఆరోగ్యతో వెళ్లారన్నారు. 30 కోట్లతో రైతులకు పరిహారం చెల్లించి 30 ఎకరాలలో దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని, వేములవాడ దేవస్థానం, పట్టణాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. కొత్త బస్తాన్డ్ నిర్మాణానికి నోటిఫికేషన్ ఇచ్చారని, 33 కోట్లతో డ్రైనేజి నిర్మాణానికి త్వరలో నిదులు మంజూరీ కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి గారు, ఆర్ అండ్ బి అధికారులు శాంతయ్య, సతీష్ గారలు, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాండ్లు టి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు కౌన్సిలర్లు అజయ్, మారం కుమార్, నరాల శేఖర్, కో-ఆప్షన్ మెంబర్ సర్వర్ బబూన్, మల్లేశం పార్టీ నాయకులు క్రాంతి, కొండ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత జీడీపీలో 13 శాతం ఐటీ రంగం నుంచే..

కర్నూలు, డిసెంబర్ 11: జిల్లా కేంద్రంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం)లో మూడు రోజులపాటు జరుగనున్న 5వ అంతర్జాతీయ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ-2021 (సీఐసీటీ) సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఐఐఐటీడీఎం కర్నూలుతోపాటు అలహాబాద్, గ్వాలియర్, జబల్‌పూర్, కాంచీపురం ఈ సదస్సును నిర్వహించాయి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఈఈఈ) తరపున ఐఈఈఈ హైదరాబాద్ ఈ సదస్సును స్పాన్సర్ చేసింది.

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఐఐటీడీఎం కాంచీపురం చైర్మన్ ప్రొఫెసర్ ఎస్ సదాగోపాలన్ హాజరై ప్రధానోపన్యాసం చేశారు. సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కర్నూలు ఐఐఐటీడీఎం ప్రొఫెసర్ డీవీఎల్ఎన్ సోమయాజులు స్వాగతోపన్యాసం చేశారు. భారతదేశం జీడీపీలో 13 శాతం ఐటీ రంగం నుంచి వస్తున్నదని వక్తులు చెప్పారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ అతుల్ నేగి మాట్లాడుతూ, భారతీయ పర్యావరణ సమాజానికి సంబంధించిన ప్రాథమిక సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలని సూచించారు. బెంగళూరు శాంసంగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఆర్ఐ-బీ) ప్రొఫెసర్ వీ ఆర్ రత్నాకరరావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు.


Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.